# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 20 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8




## గ్రామోత్సవంలో మంత్రి పువ్వాడ

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 19(మనం న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం నగరంలోని గుంటి మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో గ్రామోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శివపార్వతి వార్ల రథంకు కొబ్బరికాయ కొట్టి హరతితో ప్రారంభించారు. తొలుత ఆలయంలో శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి రథాన్ని ప్రారంబించారు. **కోటపాడులో...**



రఘునాధపాలెం మండలం కోటపాడు గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్వతి **2లో...**

# పొలిటికల్ హీట్

- కాంగ్రెస్ జోడో యాత్ర
- ప్రజా గోస...బిజెపి భరోసా
- పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాలు
- సంక్షేమ పథకాల అమలుపై ప్రచారానికి గులాబీ సైన్యం రెడీ
- ప్రజా సమస్యలపై వామపక్షాల ఆందోళనలు




**ఖమ్మం, ఫిబ్రవరి 19(మనం బ్యూరో):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగింది. విపక్షాలు యాత్ర చేస్తూ ప్రభుత్వంపై విమర్శలకు పదును పెట్టాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి మరింత చేరువగా తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచారం చేయాలని గులాబీ సైన్యం నిర్ణయించింది. మొత్తంగా అన్ని పార్టీలు ప్రజల్లోకి వెళ్లాలనే నిర్ణయానికి వచ్చాయి. దీనికి ఎన్నికలు సమీపిస్తుండడమే కారణం. ఇప్పటికే కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర అంటూ ఊరూరా తిరుగుతోంది. ఆత్మీయ సమ్మేళనాలు పేరుతో అధికార పార్టీపై తిరుగుబాటు చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్ని నియోజకవర్గాలు తిరుగుతున్నారు. ప్రజాగోస...బిజెపి భరోసా అంటూ బిజెపి నాయకులు నియోజకవర్గాల్లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. మరోపక్క ప్రజా సమస్యలపై వామపక్షాలు ఆందోళనలు ఉధృతం చేశాయి.

జిల్లాలో వేసవి వేడితో పాటు ఎన్నికల వేడి కూడా పెరుగుతోంది. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు తమ పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్ దూకుడు పెంచింది. హాత్ సే హాత్ జోడో యాత్ర అంటూ ప్రజల వద్దకు కాంగ్రెస్ వెళ్తున్నారు. ఇటీవలనే భద్రాద్రి జిల్లాలో ఇల్లందు, మణుగూరు, భద్రాచలం పట్టణాల్లో టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపారు. అన్ని నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి **2లో...**

# విస్తృత ప్రచారం

- బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిర్ణయం
- పథకాలను జనంలోకి తీసుకెళదాం
- త్వరలోనే ఉమ్మడి సదస్సుకు ప్లాన్

**ఖమ్మం, ఫిబ్రవరి 19(మనం బ్యూరో) :** ఇప్పుడున్నట్టు గాకుండా ప్రచారాన్ని స్పీడప్ చేద్దాం. విస్తృతం చేద్దాం అంటూ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఆదివారం రాత్రి సమావేశమై పలు విషయాలపై చర్చించారు.త్వరలోనే ఉమ్మడి సదస్సు నిర్వహించాలని తీర్మానించారు.

ఇక దూకుడు పెంచాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందులోబాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలకు మరింత ప్రచారం కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతల సమావేశం ఖమ్మంలోని **2లో...**

## చేతబడి నెపంతో వ్యక్తి దారుణ హత్య



**.కల్లూరు ఫిబ్రవరి 19 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పాటిబండ్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి దారుణ హత్యకు గురి అయ్యాడు. వరసకు కొడుకు అయ్యే శివ అనే వ్యక్తి హత్య చేసినట్లు స్థానికులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చెప్పిన సమాచారం మేరకు.. పాటిబండ్ల శ్రీనివాసరావు( 50) నాలుగున్నర గంటల సమయంలో తన పొలం కు పురుగుల మందు స్ప్రే చేసేందుకు పవర్ స్ప్రే తో మరో వ్యక్తిని తీసుకొని వెళ్ళాడు. మందు కొట్టిన అనంతరం ఇంటికొస్తుండగా చెన్నూరు టు రంగాపురం రహదారిలో పథకం ప్రకారం రోడ్డుపై వేచి ఉన్న శివ అనే వ్యక్తి వేట కొడవలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మరణించినట్లు ప్రత్యక్షులు తెలిపారు. అతనికి భార్య కృష్ణమ్మ కుమార్తె, రమ్య ఉన్నారు. శ్రీనివాసరావు ఉప్పలమ్మ పూజారి. చేతబడి చేస్తాడనే నెపంతో హత్య **2లో...**

# ఎద్దుల పోటీలను ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**మధిర, ఫిబ్రవరి 19(మనం న్యూస్):** మధిర శివాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న ఎద్దుల బండి లాగు పోటీలను జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం ప్రారంభించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మధిర పట్టణంలోని సాయిబాబా గుడి పక్కన ఎద్దుల బండి పుటి లాగుడు పోటీల శివాలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు తెలుగు రెండు రాష్ట్రాల నుండి రైతులు తమ ఎద్దులను పోటీలోకి దింపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మధిరలో ఎద్దుల పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణంగా ఉందని ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న శివాలయం కమిటీ పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో ప్రజా ప్రతినిధులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు.



# పరమేశ్వరుని కటాక్షంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 19 ( మనం న్యూస్ ):** భోలా శంకరుడు పరమేశ్వరుని అత్యంత ప్రీతిపాత్రమైన రోజు మహాశివరాత్రి పర్వదినాన స్వామివారి కటాక్షంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు మండలం, కుంచపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్చక బృందం శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శివపార్వతులను దర్శించుకుని, నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణం



అనంతరం స్వామివారిలను దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ నిర్వహకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ట్రాక్టర్ – పలువురికి స్వల్పగాయాలు

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 19: (మనంన్యూస్):** అతిగా మద్యం సేవించిన ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా జాతీయరహదారిపై వెళ్తున్న ఆర్టీసి బస్సును ఢీకొట్టించటంతో పలువురికి స్వల్పగాయలైనా సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, ప్రయాణికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన ఇరుపా రమేష్, వర్సా శ్యామ్, ఇరుప శ్రీనులు బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ పనులు ముగించుకొని ట్రాక్టర్ పై స్వంత గ్రామానికి వస్తుండగా దామరచర్ల గ్రామం వద్ద,



ప్రక్కగా మచిలీపట్నం వెళ్తున్న ఆర్టీసి బస్సును మద్యం మత్తులో ఉన్న ఢీకొట్టిండు .దీంతో ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నుజ్జునుజ్జవ్వగా, ట్రాక్టర్ టైరు ఊడి అటుగా వెళ్తున్న ఇడే గ్రామానికి చెందిన బత్తుల గోపాల్ అనే వృద్ధుడు సైకిల్ పై వెళ్తుండగా టైరు ఢీకొట్టింది. దీంతో అతనికి సైతం గాయాలైనాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఎస్సై విజయలక్ష్మి ప్రమాదం జరిగిన చోటుకు వచ్చి దర్యాప్తును చేపట్టారు.

# పాలడుగు నాగయ్య సాహితీ జీవితం స్ఫూర్తిదాయకం

## – రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ పి సరోజినీదేవి

## – ఘనంగా పాలడుగు నాగయ్య సమగ్ర సాహిత్య సంపుటి ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 19(మనం న్యూస్) :** దివంగత సాహితీవేత్త పాలడుగు నాగయ్య సాహితీ ప్రస్థానం అందరికీ స్ఫూర్తినిస్తున్నదని రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ పాలడుగు సరోజిని దేవి తెలిపారు. జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విన్ఫీల్ స్కూల్లో జరిగిన పాలడుగు నాగయ్య సమగ్ర సాహిత్యం సంపుటి పుస్తకావిష్కరణ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడుతూ పాలడుగు నాగయ్య సాహితీ రచనలు కలకాలం నిలిచి ఉంటాయని పేర్కొన్నారు. తన తండ్రిగారైన పాలడుగు నాగయ్య సాహిత్యం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని ఆమె తెలిపారు. టీచర్ గా పిల్లలకి విద్యాబుద్ధులు నేర్పుతూ బుర్రకథలు , జానపదం,ఏకపాత్రాభినయం, పద్యాలు సామాన్యమైన ప్రజానీకానికి అందుబాటులో ఉండడం కోసం ఎన్నో రకరకాల కథల పుస్తకాలు నాగయ్య రాశారని సరోజినీ వివరించారు. తన తండ్రి నాగయ్య రాసిన సాహిత్యం నేటి తరం సాహితీవేత్తలకు ఆదర్శంగా నిలుస్తున్నదని తెలియజేశారు. ఆయన సాహితీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా రచనలు చేసినట్లు వివరించారు. ఆయన ఆశయాలని నెరవేర్చాలనే ఉద్దేశంతో తన తండ్రి రాసిన పుస్తకాల అన్నిటిని



కలిపి పాలడుగు నాగయ్య సమగ్ర సాహిత్యం అనే పుస్తకాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సాహితీవేత్తలు రవి మారుత్, అట్లూరి వెంకటరమణ, నామా పురుషోత్తం, జి శ్రీనివాస్, వురిమళ్ల సునంద, గాజుల భారతి శ్రీనివాస్, ఎం.ఇ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, ఎం ఈ ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు గుండెపాక నరసయ్య, నారపోగు సుధాకర్, గోపాల్, మురళి, ఆనంద్ రావు, బాబు, గొల్లమందల నరసయ్య, గురుమూర్తి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ హీట్

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వం యాత్రల పేరుతో ప్రజల వద్దకు వెళ్తోంది. మధిరలో భట్టి విక్రమార్క, సత్తుపల్లిలో సంభాని, కొత్తగూడెంలో ఎడవెల్లి కృష్ణ, భద్రాచలంలో పొదెం వీరయ్య, పాలేరులో రాయల నాగేశ్వరరావు నాయకత్వం వహిస్తూ యాత్రలు చేస్తున్నారు. రెండు జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు యాత్రల్లో పాల్గొంటూ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. మొదటి నుండీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ పాగా వేస్తామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

**త్వరలోనే గులాబీ నేతల ఉమ్మడి సదస్సు**

ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ముందుకు పోతున్నతరుణంలో వాటి అమలుపై విస్తృతమైన ప్రచారం చేపట్టాలని గులాబీ నేతలు నిర్ణయించారు. ఈ మేరకు ఖమ్మంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం రాత్రి సమావేశమైన మంత్రి, ఎంఎల్ఏలు ఈ మేరకు నిర్ణయించారు. త్వరలోనే ఉమ్మడి సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే వాడ వాడ పువ్వాడ అంటూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. మిగతా నియోజకవరాగల్లో ఎంఎల్ఏలంతా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ అంటూ గ్రామాల్లో తిరుగుతున్నారు. అయితే వర్గపోరు వారిని వేధిస్తోంది. అందుకే ఐక్యంగా సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**ప్రజా గోస...బిజెపి భరోసా**

ప్రజా గోస, బిజెపి భరోసా అంటూ కమల నేతలు జనం వద్దకు వెళ్తున్నారు. పట్టణాల్లోని చిరువ్యాపారుల కూడళ్లలో సమావేశాలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టే పథకాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. ఈసారి ఎలాగైనా జిల్లాలో పాగా వేయాలన్నదే బిజెపి నేతల ప్లాన్. అందుకనుగుణంగా నియోజకవర్గాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు.

మరోపక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు అంటూ అన్ని నియోజకవర్గాలు కలియతిరుగుతున్నారు. అధికార పార్టీపై పదునైన విమర్శనాస్త్రాలు విసురుతున్నారు. ఆయన ఏ పార్టీలో చేరతారన్నది ప్రకటించకపోయినా సమావేశాలు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వంపై ఆయన విమర్శలు తగ్గడం లేదు. మరోపక్క షర్మిళ పాదయాత్ర పాలేరు నియోజకవర్గంలో ఉంటుందనే విషయంపై సందేహం నెలకొంది. మహబూబాబాద్‌లో ఆదివారం ఆమెను పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం పాదయాత్రకు అనుమతిని పోలీసులు రద్దు చేశారు. అనుకున్న షెడ్యూల్ ప్రకారం సోమవారం నుండి పాలేరు నియోజకవర్గంలో జరగాలి. ఈ మేరకు షర్మిల ఏం ప్రకటిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఇదే సమయంలో ప్రజా సమస్యలపై వామపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయి. కరెంట్ కోతలు, విద్యుత్ ఛార్జీలు తదితర విషయాలపై ఆందోళనలు చేపట్టాయి. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగిందనే చెప్పాలి.

# గ్రామోత్సవంలో మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి)

పరమేశ్వర స్వామి, అమ్మ వార్ల ఉత్సవ విగ్రహాల పల్లకిని మోసి గ్రామోత్సవం లో పాల్గొన్నారు. శివాలయంలో భోళాశంకరుడిని దర్శించుకోని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు మంత్రి నిర్వహించారు. ఆనతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్లొన్ని గ్రామ ప్రజలకు భోజనం వడ్డించారు.



# విస్తృత ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో ఆదివారం రాత్రి జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగింది. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఖమ్మం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై సమీక్షించిన ప్రజాప్రతినిధులు విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు మరింత ప్రచారం కల్పించాలని నిర్ణయించారు. ఖమ్మంలో గత 18వ తేదీన జరిగిన భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు, మునిసిపల్ పట్టణాలు,గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఇచ్చిన హామీలు, వెలువడిన ఉత్తర్వులు, కొనసాగుతున్న, మొదలు కావలసిన పనుల గురించి ప్రజాప్రతినిధులు సమీక్షించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, రాములు నాయక్, హరిప్రియ నాయక్ లు, ఖమ్మం జెడ్పీ చెర్మన్ లింగాల కమల్ రాజ్ పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికి గతంలో కేసీఆర్ చేసిన కృషిని, అంకితభావాన్ని ఈ సందర్భంగా నాయకులు నెమరువేసుకున్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా లేనివిధంగా కేసీఆర్ వినూత్న పథకాలు, కార్యక్రమాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తుండడాన్ని ప్రజాప్రతినిధులు కొనియాడారు. వీటిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుపోవాలని నిర్ణయించారు. త్వరలోనే ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సదస్సు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

# చేతబడి నెపంతో...

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు స్థానికులు అనుకుంటున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ పి. రఘు ,సిఐ హనోక్ ,వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకున్నారు. మృతదేహమును పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భార్య కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొమరారం కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్

**– సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి చేస్తున్న రిలే నిరాహార దీక్ష19వ రోజు దీక్షను ప్రారంభించిన పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి .**



**ఇల్లందు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో ఫిబ్రవరి 1 తారీకు నుండి ఇల్లందులో రెవిన్యూ డివిజన్ గా కొమరారం బోడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో భాగంగా ఆదివారం 19వ రోజు వాంకుడోత్ శంకర్ అధ్యక్షత వహించి .అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు. డివిజన్ నాయకులు కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ. ఎదలపల్లి సావిత్రి. పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే 19రోజులుగా సాగుతున్న ఈ దీక్షకు అశేష ప్రజానీకం నుంచి వస్తున్నటువంటి మద్దతును చూసి ఈ పోరాటాలను మరింత బలోపేతం చేయాలని ఈ పోరాటంలో మహిళలే కీలక భాగస్వామ్యం కావాలని ఆదివారం దీక్షలో కూర్చున్న మహిళలను ఉద్దేశించి వారిని పోరాటపటిమలో మలపడం కోసం చాకలి ఐలమ్మ వారసత్వం కలిగిన తెలంగాణ జిల్లా మనది ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొమరారం మండలం సాధించేంతవరకు పోరాటంలో మహిళల పాత్ర కీలకం కావాలని వారు పిలుపునిచ్చారు. ఆదివారం దీక్షా కార్యక్రమంలో మహిళలు కూర్చోవడం ప్రత్యేకం పోలేపల్లి నాగలక్ష్మి. తనకం పద్మ, ఏర్ప సమ్మక్క, గరుడ పల్లి స్వర్ణ, అల్లి కరుణ, కొరం రాణి, పల్లె మల్లికాంబ, మునిగాల సౌందర్య, ముద్దుశెట్టి లక్ష్మీ, ఆకారపు అస్మిత, ధరావత్ మాధవి, కుంజా సుమలత, పైన తెలిపిన వారందరినీ ఆదివారం దీక్షా కార్యక్రమంలో దండలు వేసి దీక్షలో కూర్చోపెట్టిన సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకురాలు ఎదలపల్లి సావిత్రి పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు, బాదావత్ సాల్ కి అజ్మీరమంగా ఏనుగుల హైమావతి ఏనుగుల రజిత బుర్ర ఉపేంద్ర కోడి సుజాత నాళీ కృష్ణవేణి దొంతు మౌనిక సమ్మెట యమున భానోత్ రాంబాయి రణం పద్మ బాదావత్ లక్ష్మి ఆవునూరు సింధు భూక్యాచాంది లు దీక్ష లో కూర్చున్న వారికి దండలు వేసి దీక్షను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు భూక్యా పాష. పి వై ఎల్ జిల్లా నాయకులు ధరావత్ దేవా. పి వై ఎల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్. ప్రాంతీయ కమిటీ నాయకులు తనకం సత్యం. కుంజ సమ్మయ్య. అలవాల కోటేష్ కొమరారం గ్రామస్తులు పల్లె రాములన్న. దొంతు నారాయణ ఆకారపు ప్రవీణ్.కిషన్. వెలిమిశెట్టి వెంకటయ్య గుగులోతు రాంచంద్ సపావట్ భీముడు అల్లి శీను అజ్మీర సక్రాం గూగులోత్ మంగు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతిని ఘనంగా జరుపుకున్న బిఎస్పీ నాయకులు



**ఇల్లందు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఇల్లందు బహుజన సమాజ్వాది పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 వ జయంతిని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఆ కాలంలోనే మనువాదులకు వ్యతిరేకంగా బహుజనులందరినీ ఏకం చేసి పోరాడి, గెలిచి ఛత్రపతి శివాజీ మహారాజ్ అయ్యారన్నారు. శివాజీ మహారాజ్ ని పూర్తిగా తీసుకొని యువతి యువకులు పోరాడి మన హక్కులు మనం సాధించుకోవాలన్నారు. ఆయన రాజ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో కులమత ప్రాంతీయ పేదలు లేకుండా సోదరా భావంతో అందరినీ సమానంగా చూసేవారు. ఆయన కలలు కన్నా రాజ్యాన్ని బహుజన సమాజ్ పార్టీ కచ్చితంగా నేరవేస్తుందని ప్రతాప్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చడి సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ పులిమాటి జ్ఞాన సుందరం, బివిఎఫ్ కన్వీనర్ బాదావత్ రాంప్రసాద్. నాయకులు పాల్గొన్నారు.

## పార్కులో ఆడుకునే వస్తువులు సరిగా లేకపోవడంతో తెగిన బాలుడి వేలు





**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):**మండల పరిధిలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామాల మధ్య వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి(పెద్దమ్మ గుడి) దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఉన్న చిన్నపిల్లలు ఆడుకునే పార్కు లో ఆడుకునే వస్తువులు సరిగా లేకపోవడంతో కార్తీక్ అనే చిన్న బాబుకి వేలు తెగిపోయింది, వాటిని సరిచేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చడాలని భక్తులు కోరుతున్నారు.

## మోతే గడ్డ వీరన్న హుండీ లెక్కింపు



**భద్రాచలం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని మోతే పట్టి నగర్ లో గల మోతే గడ్డ వీరన్న ఆలయమునకు సంబంధించి మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనం, ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కొబ్బరికాయలు, తలనీలాలు, వస్త్రములు, హుండీ ఆదాయం ,లెక్కింపు జరిగినది ఆలయ ఈవో తెలిపిన వివరాల ప్రకారం 2023 సంవత్సరమునకు జాతరకు సంబంధించి పూర్తి ఆదాయం రూ. 12,63,328 గా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపహాడ్ ఎస్ఐ సంతోష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖదీర్ ఖాన్ మరణం పోలీసుల హత్య

**– మృతికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలి**

**ఖమ్మం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని ఐక్యవేదిక కార్యాలయంలో బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత నెల 29వ తారీఖున మెదక్ నగరంలో అరబ్ గల్లీలోని ఒక మహిళ నుంచి బంగారపు గొలుసు గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడని నెపంతో పాతబస్తీకి చెందిన ఖదీర్ ఖాన్ ని పోలీసులు తీసుకువచ్చి ఐదు రోజులు పోలీస్ స్టేషన్లో థర్డ్ డిగ్రీని ప్రయోగించి తరువాత ఖదీర్ ఖాన్ కి ఈ సంఘటనకు ఎలాంటి సంబంధం లేదని తెలిసి పోలీసులు ఆ కుటుంబాన్ని భయాందో ళనలకు గురి చేశారు. తరువాత రెండు రోజులు ఇంట్లో నిర్బంధించి తదుపరి పరిస్థితి విషమించటంతో వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 17న ఖదీర్ ఖాన్ మరణించారు. ఈ మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యే, గతంలో ఖమ్మంకి చెందిన మరియమ్మ అనే మహిళను ఇదే విధంగా కొట్టడం వలన మరణించింది. అప్పుడు ఆ కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేశారో అదే విధంగా ఖదీర్ ఖాన్ కుటుంబానికి అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, తన ముగ్గురు పిల్లలకు ప్రభుత్వమే ఉచితంగా విద్యను అందించాలని 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ మరణానికి కారకులైన పోలీస్ సిబ్బందిని తక్షణమే విచారణ చేసి చట్టపరంగా శిక్షించాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కోకన్వీనర్ బానోతు భద్రు నాయక్, అబ్దుల్ రెహమాన్, పెరుగు వెంకటరమణ యాదవ్, మాల మహానాడు దాసరి శ్రీను, ఐక్యవేదిక నాయ కులు రవిచంద్ర చౌహాన్, జంగిపల్లి రవి, నకిరికంటి సురేష్, ఉపేంద్ర నాయక్, రమ్య, రవీంద్ర నాయక్, మురళి, గోపి, మస్తాన్, ఎస్.కె భాషా, సాదిక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**దమ్మపేట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మండలపల్లి రింగ్ రోడ్డు సెంటర్లో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు రామదండు హిందూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామదండు హిందూ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గిద్ద కొండయ్య వచ్చినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాగుల చందు మదన్ పానుగంటి గణేష్ భతుల సాయి పందేటి ప్రభు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్లు వేయాలని వినతి



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** 19–శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్13పరిధిలో ఉన్న స్థానిక నివాసులు మదూరి పూర్ణ ఇంట్లో సమావేశ మయ్యి సుధీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నమట్టి రోడ్లు వారి పాలిట శాపంగా మారాయని మట్టి రోడ్లు కావటం వలన విపరీతమైన దుమ్ము ఇళ్ళ లోకి వస్తున్నదని ఈ మట్టి రోడ్లను సీసీరోడ్స్ గా మార్చాలని, మెయిన్ రోడ్ నుండి 13లోకి వెళ్లాలంటే సర్కస్ విన్యాసాలు తెలిసి ఉండాలని అంత దారుణంగా ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ లకు వివరించారు. స్థానికులు శ్రీ వరద నరసింహారావు, గురులింగం, విజయానంద్ సమక్షంలో సమస్యలు విన్న వించారు.16, 19డివిజన్ కార్పొరేటర్లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, అందరి సమక్షంలో సమస్యలు విన్నవించి రేపు ఉదయం మంత్రిని కలిసి మెమోరాండం ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం లో స్థానికులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలం రాజీవ్ నగర్ గుడిసె వాసులకు కనీస వసతి అయిన త్రాగునీరు అందించాలి

**– సింగరేణి జీ ఎం ఆఫీసు లో ఎస్ ఓ టూ జీ ఎమ్ కి సీపీఎం అధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు**



**ఇల్లందు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఇల్లందు మండలంలోని సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ తండా శివారు ప్రాంతంలో గత మూడేళ్లగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి త్రాగునీరు అందించాలని ఆదివారం జిఎం ఆఫీస్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఓ టూ జీ ఎమ్ మల్లయ్య కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ నగర్ తండా గుడిసెలు వేసుకున్న ప్రాంతం ప్రక్కనే సింగరేణి ఫిల్టర్ బెడ్ ద్వారా మున్సిపాలిటీ డంపు యార్డుకు నీరు సరఫరా చేస్తున్నారని కూత రేటు దూరంలో ఉన్న గుడిసె వాసులకు త్రాగునీరు లేక అలమటిస్తున్నారని సింగరేణి యాజమాన్యం కొత్త ఓసి తీసే దాంట్లో భూములు పోతున్నటువంటి రైతులు కూడా ఇక్కడ నివాస ఉంటున్నారని వారికి త్రాగునీరు సింగరేణి ద్వారా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, ధారావత్ రాందాస్, పాష, హుస్సేన్, వీరభద్రం, వెంకన్న ఖాదర్,ఖాజా, రజియా, ఖైరున్, గోబ్రియా, ప్రసాద్, హేమ్లీ,పద్మ, కుమార్, కౌసల్య, అమ్మి ,మహేశ్వరి, కుమార్, నర్సయ్య,విజయ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం పుస్తకావిష్కరణ

**ఖమ్మం, ఫిబ్రవరి 19(మనం న్యూస్) :** అమరజీవి పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం పుస్తకాన్ని ఖమ్మంలోని విజిఫీల్డ్ హైస్కూల్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన సభలో మందా దేవేంద్ర ప్రసాద్, కొత్తపల్లి గురుప్రసాద్ ఆవిష్కరించారు. జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని ప్రముఖ కవి డాక్టర్ మండల స్వామి సమీక్షించారు. నాగయ్య సాహిత్యంలోని విశిష్టతను వివరించారు. జానపదాలు, పాటలు, గేయాల ద్వారా నాగయ్య అప్పటి సమాజంలోని అంతరాలను రూపుమాపేందుకు ప్రయత్నించారని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్, నాగయ్య కూతురు సరోజినీదేవి మాట్లాడుతూ నాగయ్య రాసిన గేయాలను ఆలపించి సభికులను అలరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నాగయ్య ఎనిమిది సృజనాత్మక రచనలు చేసి ఈ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. ఈ సభలో ప్రముఖ కవులు రవిమారుత్, సిహెచ్ ఆంజనేయులు, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, కవులు బుక్కా సత్యనారాయణ, ములక సురేష్, గుండెపాక నర్సయ్య, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొండ్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజు కొనసాగిన కోటిలింగాల జాతర

**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) ;** మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీలోని కోటిలింగాలలో జరిగే రెండవ అతిపెద్ద జాతర ఆదివారం రెండో రోజు సైతం కొనసాగింది. ఆదివారం కావడంతో శివరాత్రి రోజు దర్శనం చేసుకోలేకపోయిన భక్తులు రద్దీ కొనసాగింది. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల సౌకర్యం కోసం చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆలయ ప్రాంతాల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలలో ఉదయం నుండి భారీ సంఖ్యలో ప్రజలు ఆలయానికి వచ్చి శివలింగాన్ని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. పూర్వ సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహణ ప్రాంతంలో ప్రజలు తమ పితృదేవతలకు ఆత్మశాంతికి మైల స్నానాలు ఆచరించారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంపుల ద్వారా భక్తులకు సౌకర్యం కల్పించారు. అ అదేవిధంగా మండల ప్రాథమిక మార్గం బిటి నిర్మాణం పూర్తి కావడంతో ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాన్నిఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కారేపల్లి సిఐ శ్రీనివాస్ ఎస్ఐ పి రామారావు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. కమిటి నిర్వాహకులు అలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేరుపల్లి నుండి కోటిలింగాలకు వచ్చే రహదారి మార్గం కిలోమీటరు బిటి నిర్మాణం చేపడితే మండల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. మౌలిక వసతులు సమకూర్చినా అధిక సంఖ్యలో ఒకేసారి ప్రజలు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయన్నారు. శాఖల అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. 3 రోజుల పాటు నిర్విరామంగా జరిగే ఈ జాతరకు వందలాది మంది భక్తులు శివాలయాన్ని దర్శించుకున్నారు.

## నేను ఉన్నా....నేను విన్నా

**– బాధితులకు మదన్ లాల్ భరోసా**

**– మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే**



**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) ;** నేను ఉన్నాను... నేను విన్నాను అంటూ బాధితుల కష్టాల్లో భాగమై భరోసా కల్పిస్తానని హామీ ఇస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపారు వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్. ఆదివారం కారేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. మండల పరిధిలోని మాణిక్యారం గుడితండాలో అజ్మీర బదిలీ కుటుంబాన్ని పరామర్శించి బదిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. భాగ్యనగర్తండాలో గీతా సంస్మరణ కార్యక్రమాన్ని హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతకుముందు కొత్తూరుతండాలో ఇస్లావత్ దేవరాజ్‌బూరజిత కుమారుడి అన్నప్రసన్న వేడుకల్లో పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించారు. బాధితులను పరామర్శించటానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్కు పలువురు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బాధవద్దు నేనున్నాంటూ వారికి భరోసా ఇచ్చారు. అంతా మంచే జరుగుతుంది అంటూ వారిని వెన్నుతట్టి అభయం ఇచ్చారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాల జాతర రాబోతుందన్నారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలతో ప్రజాసంక్షేమం బాటలో ప్రయణిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరి దీవెనలు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు మండల మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, ఉపసర్పంచ్ మూతి కోటేశ్వరరావు, జామే మసీద్ కమిటీ అధ్యక్షులు ఎస్ కే గౌసుద్దీన్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ నాయక్, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్, పవన్, రవి, బర్మావత్ కోటి, జర్పుల రమేష్, దారావత్ వికాస్, ఖలీలుల్లాఖాన్, లావుద్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మధ్య తరగతి పత్రిక జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**– ఐక్య వేదిక నాయకులు డిమాండ్**



**ఖమ్మం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా కేంద్రంలో పనిచేసే జర్నలిస్ట్ లకు అందరితో పాటు సిఎం హామి మేరకు చిన్న మధ్య తరగతి పత్రికలలో పనిచేసే జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదిక జిల్లా చైర్మన్ డా. కె.వి. కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య లు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఖమ్మంలో మాట్లాడుతూ నాడు తెలంగాణను వ్యతిరేకించిన ఆంధ్రా, కార్పోరేట్ మీడియాకు ప్రాధాన్యత నిచ్చి తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేసిన చిన్న మధ్య తరగతి పత్రికల జర్నలిస్ట్ లను విస్మరిస్తే సహించేది లేదన్నారు. కొన్ని వర్గాల జర్నలిస్ట్ లకే పెద్ద పీట వేయాలని చూస్తే ఊరుకోబోమన్నారు. చిన్న మధ్య తరగతి పత్రికలలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలే ఉన్నారని వారంతా బిపిఎల్ కెటగిరి కి చెందినవారని మొదటి దఫాలోనే వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని లేకుంటే దీక్షలకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బానోతు భద్రునాయక్, అబ్దుల్ రెహమాన్, పెరుగు వెంకటరమణ యాదవ్, మాల మహానాడు దాసరి శ్రీను, ఐక్యవేదిక నాయకులు రవిచంద్ర చౌహాన్, జంగిపల్లి రవి, నకిరికంటి సురేష్, ఉపేంద్ర నాయక్, రమ్య, రవీంద్ర నాయక్, మురళి, గోపి, మస్తాన్, ఎస్.కె భాషా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం, ఫిబ్రవరి 19 (మనం బ్యూరో) :** గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలియజేశారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయనకు ఉందని, ప్రజలతో ఎప్పుడు మమేకమై అనేక సమస్యలను పరిష్కరించి, మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గానికి, సికింద్రాబాద్ ప్రాంతానికి తన అమూల్యమైన సేవలందించారని రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సాయన్న మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు.ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.సాయన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## టీడీపి కార్యాలయంలో తారక రామునికి కన్నీటి నివాళి



**ఖమ్మం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** నందమూరి తారకరత్న మృతిపట్ల సంతాపం తెలుపుతూ వారి చిత్రపటానికి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ మనవడుగా తొలి పరిచయంతోనే ఏకకాలంలో 9 సినిమాలకు హీరోగా అర్హత పొంది చరిత్ర సృష్టించిన ఏకైక నటుడు తారకరత్న అని అన్నారు. తన నటనతో ప్రేక్షకుల అభిమానం ఆదరణ పొందిన తారక్ ఇక లేరనే వార్త అభిమానులను శోకసంద్రంలో నింపిందని, రాబోయే రోజుల్లో ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న తారకరత్న, ఏపీలో యువగళం పాదయాత్రలో పాల్గొంటూ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో 23, రోజులుగా నిపుణులైన వైద్యులచే బెంగుళూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడవటాన్ని టీడీపీ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని, మంచి భవిషత్తు ఉన్న వక్తికి ఇలా జరగడం చాలా బాధాకరం అన్నారు, వారి మరణం పార్టీకి తీరని లోటని తారకరత్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినితెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, వద్దెం విజయ్, ప్యారిస్ వెంకన్న, గుండె పిన్ని నాగేశ్వరరావు, ఎర్రం జేమ్స్, తలపనేని జయరాం, చింతనిప్పు నాగేశ్వరావు, గుడిపూడి నాగేశ్వరావు,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రస్థానంకు బ్రేక్



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లాలో వై.ఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రకు 241వ రోజు మరోసారి బ్రేక్ పడింది.ఫిబ్రవరి 18 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ లో వై.ఎస్.షర్మిల మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ భారాస శ్రేణులు మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో షర్మిలపై ఎస్సీ , ఎస్టీ , కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఆదివారం తెల్లవారు జామునుండే భారాసా శ్రేణులు షర్మిల బస చేసిన ప్రాంతం మహబూబాబాద్ మండలం బేతాలు శివారుకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. భారాస శ్రేణుల నినాదాలతో షర్మిల బస చేసిన ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. షర్మిల వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం భజన తండా వద్ద 365 జాతీయ రహదారి పై ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో బారాస శ్రేణులు భారీ రాస్తారోకో , ధర్నా చేపట్టి షర్మిల ఫ్లెక్సీలను ధగ్గం చేశారు. శ్రేణులు షర్మిల బస చేసిన గూడారాలపై దాడి చేస్తారోమోనని ....ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరుగా కుండా పోలీసులు భారీగా మోహరించారు. పరిస్థితి ఉధృతంగా మారి చెయ్యి దాటిపోయే పరిస్థితి కనిపించడంతో కోర్ట్ ఉత్తర్వులను ధిక్కరించి షర్మిల.... ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో షర్మిల యాత్రకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు.షర్మిల బస్సు లో ఉండటంతో షర్మిల ను అదుపులోకి తీసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. చివరకు బస్సు ని తరలిస్తామని పోలీసులు షర్మిల సిబ్బందిని హెచ్చరించడంతో షర్మిల బస్సు తలుపులు తీసింది. దీంతో పోలీసులు షర్మిలను అరెస్టు చేసి హైదరాబాద్ కు పోలీస్ వాహనంలో తరలించారు.

# షర్మిల వ్యాఖ్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ సీరియస్

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ప్రజా ప్రస్థానం పాదయాత్ర సమయంలో షర్మిల నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలంటూ రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ హితవు పలికారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ కవితపై వైఎస్ఆర్ టి పి అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. గౌరవ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని, ఇక్కడ ఇతర నాయకుల పాలన అవసరం లేదని పేర్కొన్నారు. రాజన్న రాజ్యానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చి విమర్శలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని మంత్రి వివరించారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ఉద్యమ కారులపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఈ రోజు కోట్ల ఆస్తులకు యజమానులు అయ్యారు అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే అని గుర్తు చేశారు. అలాంటి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కి ఆ పార్టీ ద్వారా సంపాదించుకున్న వేలకోట్లతో వేరే పార్టీ పెట్టి ఊరేగుతుంది మీరంటూ విమర్శించారు. ఇప్పటికైనా పరిమితుల మేరకు పాదయాత్ర చేసుకోవాలని, అతిక్రమించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. ఆదివారం రోజు మహబూబాబాద్ పట్టణ బొడ్రాయి పునః ప్రతిష్టాపన అనంతరం ఈరోజు బొడ్రాయి తల్లికి బోనం సమర్పించి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అమ్మవారి కటాక్షం ఉండాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీ రామ్ నాయక్ పాల్గొన్నారు.



# హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...

**తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో తొర్రూర్ మండల కేంద్రంలోని పాల కేంద్రం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అంతకుముందు పాల కేంద్రం వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా హిందూవాహిని మానుకోట జిల్లా అధ్యక్షులు ముత్యం మహేష్ గౌడ్ మాట్లాడుతూ విదేశీ దూరాక్రమణదారులని తరిమికొట్టి ఎన్నో సంస్థనాలను స్వాధీనం చేసుకొని విజయబావుట ఎగరావేశారని నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకోని ధర్మ రక్షణ, దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పన్నీకర బంటి తూర్పాటి మెండిస్ అన్నపురపు మధు శీలం సంతోష్ గండి రమేష్, కాగు నవీన్, రవీందర్ నాయక్ సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కమిటీ మరియు తొర్రూర్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ వాహిని జిల్లా కో కన్వీనర్ గా పన్నీకర బంటి, తూర్పాటి మెండిస్ తోరూర్ మండల అధ్యక్షుడుగా అన్నపురపు మధు తొర్రూర్ టౌన్ అధ్యక్షుడిగా కిన్నార ముఖేష్ ఎన్నుకోవడం జరిగింది.



మనం మహబూబాబాద్



# చత్రపతి శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## – శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ జాతీయ ఉపాధ్యక్షుడు సిరిపాటి విశాల్

**తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** భారతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు, ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ జాతీయ ఉపాధ్యక్షుడు సిరిపాటి విశాల్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలు ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరిపాటి విశాల్ మాట్లాడుతూ...పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. సాధారణ కుటుంబంలో జన్మించిన శివాజీ తన తల్లి అందించిన స్ఫూర్తితో చత్రపతిగా ఎదిగారని, దేశభక్తి కలిగిన శివాజీ దేశంలోని అన్ని తరగతుల వారి కోసం ధైర్య సాహసాలతో పని చేశారని గుర్తు చేశారు. భారతజాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, యావత్ భారతదేశం మొత్తం చత్రపతి శివాజీని వీరత్వానికి ప్రతీకగా కోలుచుకుంటున్నారని అన్నారు. మొఘులుల దాడుల నుంచి హిందూ మతాన్ని, ధర్మాన్ని రక్షించిన మొధుడాని, హిందూ రాజ్యస్థాపన కోసం అఖరి శ్వాస వరకు పోరాడిన హైందవ ధర్మోద్ధారకుడని కొనియాడారు. దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోని, వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ దళ్ ధర్మ జాగరణ మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరిపాటి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్‌పాల్గొన్నారు.

# ఘనంగా మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**పెద్దవంగర, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ప్రజాస్వామ్యంలో హిందూ ధర్మాన్ని హిందూ సంస్కృతిని హిందూ సమాజాన్ని సంరక్షించిన మరాఠా యోధుడు శివాజీ చత్రపతి మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఆదివారం రోజున మండల కేంద్రంలో యువజన సంఘం నాయకులు నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఏకైక ధీరుడు వీరుడు చత్రపతి శివాజీ అని, రాయగడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'చత్రపతి' అనే బిరుదును శివాజీ మహారాజ్ కు ఇచ్చారని, హిందువులందరూ శివాజీ చత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పెద్దవంగర ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, యువజన సంఘం నాయకులు ఎదునూరి చరణ్, కళ్యాణ్, ముఖేష్, మహేష్, సంతోష్, పేరం నరేష్, సంఘని శేఖర్, కూతురు అనుదీప్, అనపురం వినోద్, దీకొండ శ్యామ్, దంతాలపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బంజార సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

## – సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్

**గార్ల, ఫిబ్రవరి 19 (మనం ప్రతినిధి):** బంజార జాతి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, సమాజ అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం గార్ల మండల పరిధిలోని పూమ్యా తండా గ్రామంలో గిరిజన గోర్ బంజారాలు ఘనంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ హాజరయ్యారు. బంజారా మహిళలు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి డీజే చప్పులతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికి గార్ల పట్టణ పురవీధులగుండా ఊరేగింపుగా పూమ్య తండ గ్రామానికి చేరుకొని ఆంజనేయ స్వామికి గోర్ బంజారాలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం బంజారాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనల ను ప్రతి ఒక్కరు ఆచరించాలని, మానవ నాగరికత పరిమాణ క్రమంలో అనేక మార్పులు చెందుతూ వస్తుందని, కాలంతో పాటు భాషా వస్త్రాదారణ అలవాట్లు మారుతున్నాయని అన్నారు. సమాజంలో ప్రజలు సన్మార్గంలో పయనించడానికి కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు నెలకొల్పారని అన్నారు. మన ఆచార వ్యవహారాలు ఆహారపు అలవాట్లను భాషను మరచి పోవడం అంటే కన్నతల్లిని సంస్కృతిని మర్చిపోవడమేనని అన్నారు.బంజార సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సేవాలాల్ మహారాజ్ చూపించిన సన్మార్గంలో



నడవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఆచార సంప్రదాయాలకు సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కోరికలే అనర్థాలకు మూలం కాబట్టి చెడు ఆలోచనలు కోరికలను మంటలో దహింప చేయడమే భోగ్ బండారో అని గిరిజన ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.పూమ్యతండ గ్రామస్తుల కోరికమేరకు ఆంజనేయ స్వామి గుడిలో ట్రయల్స్ వేయడానికి 50 వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ నాయక్ యూత్ సైన్యం మండల అధ్యక్షుడు గుగులోతు సాయికుమార్, హరి నాయక్, కిషన్, ఈశ్వర్ ,శివ ,ఇస్లావత్ మోహన్, గుగులోతు వెంకన్న ,ఇస్లావత్ రావుజి, బానోత్ హరియా, బానోతు శ్రీను ,మూడు జ్యోతి, మూడు సురేష్, మూడు రాజేష్, గుగులోతు రమేష్, ధరంసోత్ వెంకటేష్, మూడు శంకర్, ఇమ్రాన్ పఠాన్, పాషా ,శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరభద్రుని కల్యాణం

## – శైవ క్షేత్రాల్లో శివరాత్రి జాగరణ

## – జాతరకు పోటెత్తిన భక్తజనం

**కురవి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కురవి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం వేడుక శనివారం రాత్రి . గ0'12 –43 నిమిషాలకు 18న శనివారం నిమిషాలకు తెల్లవారితే ఆదివారం వైభవోపేతంగా వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య కళ్యాణం లో మాంగల్యధారణ కార్యక్రమం నిర్వహించారు కళ్యాణ మండపాన్ని విద్యుత్ కాంతులు పూలమాలలతో బహు అందంగా అలంకరించారు కళ్యాణం చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తజనం పోటెత్తారు రాత్రి అంతా కొరివి లో జాతర జరిగింది అనంతరం కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు మంగళ ధర కార్యక్రమం చూస్తూ భక్తులు పరవశించిపోయారు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ని కనులారా భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు కళ్యాణం అనంతరం స్వామివారిని కురవి క్షేత్రంలో గ్రామ సేవలు నిర్వహించారు జాతర భక్తులకు కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు భారీ భద్రత ఏర్పాటు చేశారు భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు భక్తులకు సౌకర్యం కల్పించారు ఆలయ నిర్వాహకులు స్వామివారి దర్శనం కోసం భక్తులకు లైన్లు ఏర్పాటు చేశారు జాతరకు వచ్చే భక్తులకు వైద్య సౌకర్యం కల్పించేందుకు వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.







# ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

## – రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి దయాకర్ రావు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం హిందూ వాహిని అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని అన్నారు.శివాజీ మహారాజ్ చరిత్ర స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలను గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని గుర్తు చేశారు.పిల్లలకు తల్లులు బాల్యం నుండే శివాజీ మహరాజ్ ఆశయాలను బోధించాలని విజ్ఞప్తి చేశారు. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో చెడు వ్యసనాలకు యువత బానిసలుగా మారకుండా ధర్మ రక్షణ కొరకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి



రామచంద్రయ్య,ఈజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ హరి ప్రసాద్, ఆర్ బి ఎస్ జిల్లా సభ్యుడు కిషోర్ రెడ్డి, జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ చలువాది సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,కౌన్సిలర్ గుగులోత్ శంకర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు ముత్యం మహేష్ గౌడ్, జిల్లా కో కన్వీనర్ పన్నీకర బంటి, తూర్పాటి మెండిస్,అన్నారపు మధు, కిన్నెర ముఖేష్,శీలం సంతోష్,గండి రమేష్, కాగు నవీన్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలను కాపాడిన మహిళ కానిస్టేబుల్ రాధిక

## మహాశివరాత్రి రోజు రాత్రి కరెంట్ షాక్ కు గురైన బానోతు నిర్మల అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**కురవి ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలోని జరిగే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తురాలు బానోతు నిర్మల అనుకోకుండా వైర్ ముట్టుకోవడంతో కరెంట్ షాక్ కు గురవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్నటువంటి గూడూరు పోలీస్ స్టేషన్ కు చెందిన డబ్ల్యూపిసి రాధిక ఆమె ప్రాణాలను కాపాడింది. తర్వాత వెంటనే ప్రమాదానికి గురైనటువంటి నిర్మలను 108 ద్వారా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ కోలుకోవడం జరిగింది. మహిళ కానిస్టేబుల్ రాధిక ఆమెకి సకాలంలో శ్వాస అందించడం వల్ల ఆమె ప్రాణాలను కాపాడగలిగింది. మహిళ కానిస్టేబుల్ రాధికను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ (ఐ.పీ.ఎస్) మరియు ఇతర ఉన్నత అధికారులు అభినందించారు.



# శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం

**తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) :** తొర్రూరు మండల కేంద్రంలో పాటిమీద బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంపేతముగా నిర్వహించిన ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరు నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి ఉపాధ్యక్షులు ఉప్పోజు రామేశ్వరాచారి బోగోజు సదానందాచారి పబ్బోజు వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసాచారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు మీది కమిటీ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వైదిక నిర్వహణ దేవస్థాన ఆస్థాన పౌరోహితులు లలితాంబిక వేద విద్యాలయ ప్రధానోపాధ్యాయులు మహబూబాబాద్ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశార్యులు మరియు వారి శిష్య బృందం ఆలయ అర్చకులు రాగి భాస్కరాచారి రామగిరి



విక్రం శర్మ వీరందరితో కళ్యాణ మహోత్సవము భక్త సమూహముతో భక్తి శ్రద్ధలతో నిబద్ధతతో కూడిన శాస్త్రోక్తముగా కళ్యాణము జరిపించడం జరిగినది మూలవిరాట్ ఉత్సవ విగ్రహాలకి పట్టు వస్త్రాలు సంగారెడ్డి రాహుల్ హరిత దంపతులు మరియు స్వామివారికి అమ్మవారికి మంగళ సూత్రాలు రాగి చక్రధర చారి మణెమ్మ దంపతులు మల్యాల వీరభద్ర చారి ఉమారాణి దంపతులు ఇటికెల అశోక్ కుమార్ జ్యోతి దంపతులు స్వామి వారికి మంగళ సూత్రాలు అందజేశారు ప్రసాద వితరణ ఇటికేల సత్యనారాయణ చారి రజిత దంపతులు అందచేసినారు కళ్యాణము అయిన అనంతరము తీర్థ ప్రసాద వితరణ ఆర్థిక సహాయము అందించిన దాతలకు పసుపు కుంకుమతో జాకెట్ ముక్కలు టవల్స్ శాలువా మెమొంటో తో సన్మానించడం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి: ఎమ్మెల్యే కందాల

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. దమ్మాయిగూడెం, బీరోలు, జూపేడ గ్రామాల్లో పర్యటించారు. మండల మహిళ సమైక్య ద్వారా మంజూరైన గానుక, పల్లి ఆయిల్, పిండి మిల్లుతో పాటు, మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. బీరోలు గ్రామంలో ఏర్పాటు చేసిన వికలాంగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే కందాల ప్రారంభించారు. ప్రతి నెలా వికలాంగుల మెట్నెస్ కింద ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలు తన సొంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన వాలూరి నిఖిల్ బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ అందించిన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును క్యాంపు కార్యాలయంలో మృతుడి తల్లి ఉమాకు అందించాడు. ఎంపీపీ బోడ మంగీలాల్, ఏపీఎం అలివేలు మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి.వీరన్న,సత్యనారాయణ రెడ్డి, పోలేపొంగు వెంకటేశ్వర్లు, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి బండ్ల సురేష్ అలవ జ్యోతి శ్రీనివాస్ దేవారం దేవేందర్ రెడ్డి ఆలస్యం నాగేశ్వరరావు రామ సహాయం హరిత అరవింద రెడ్డి ఎల్ మోహినమ్మ బానోత్ రమేష్ బోడ మంచ నాయక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

